## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell:9247819181, 8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శనివారం 20 జులై 2024 | పేజీలు : 4 వేల : రూ.2


## అలా చేస్తే అణుక్షిపునులను మోహవారిస్తాం...



**మనవార్త** జర్మనీలో అమెరికా దీర్ఘ శ్రేణి క్షిపణులను మోహరిస్తే అణు క్షిపణులను మోహరించేందుకు వెనుకాడబోమని రష్యా హెచ్చరించింది. ఈ అంశాన్ని కొట్టిపారేయలేమని రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ స్పష్టం చేశారు. 2026 నుంచి జర్మనీలో అమెరికా దీర్ఘశ్రేణి క్షిపణుల మోహరింపు ప్రారంభం అవుతుందని వాషింగ్టన్, బెర్లిన్‌లు ఇటీవల సంయుక్త ప్రకటన చేసిన నేపథ్యంలో రష్యా ఈ విధంగా స్పందించింది. "క్షిపణులను మోహరించడం సహేతుకమని జర్మనీ ప్రభుత్వ అధికారులు భావిస్తే.. మేము కూడా ప్రతీకార చర్యలతో ప్రతిస్పందిస్తాం" అని సీనియర్ దౌత్యవేత్త సెర్గీ ర్యాబ్కోవ్ పేర్కొన్నారు. నాటో దేశాల సంయుక్త సామర్థ్యాల దృష్ట్యా.. ఎక్కడ, ఎప్పుడు, ఏం ఆయుధాలను మోహరించాలనే దానిపై రష్యా ఎటువంటి పరిమితులు విధించుకోకుండా ప్రతిదాడులు చేయాల్సి ఉంటుందన్నారు. ఇవి బెదిరింపు చర్యలు కావని, మారుతున్న సవాళ్లకు అనుగుణంగా అత్యంత ప్రభావవంతమైన మార్గం అన్వేషించడమేనని చెప్పారు.

## ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పై సీఎం, డిప్యూటీ సీఎం సమీక్ష.



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 20, (మనవార్త)** ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శుక్రవారం ఆర్కిటెక్ట్స్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం సహా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అధునాతన వసతులతో విద్యను అందించడంతో పాటు విద్యార్థుల్లో సమానత్వ భావన పెరిగేలా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలను ఒకేచోట "ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ క్యాంపస్" పేరుతో ఏర్పాటుచేసే ప్రక్రియ వేగవంతమైంది. పైలెట్ ప్రాజెక్టుగా కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఈ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇంటిగ్రేటేడ్ క్యాంపస్‌ల మాస్టర్ ప్లాన్, ఇతర అంశాలపై చర్చించారు. ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల ప్రాంగణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ ను మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

## ఇంజనీరింగ్ మొదటి విడుత సీట్లను సాంకేతిక విద్యా, శాఖ కే కేటాయింపు




తెలంగాణ ఇంజనీరింగ్ మొదటి విడుత సీట్లను సాంకేతిక విద్యా శాఖ కేటాయించింది. మొదటి విడతలో భాగంగా 75,200 ఇంజనీరింగ్ సీట్లు కేటాయించారు. మొదటి విడత కేటాయింపు తర్వాత మిగిలిన 3,494 సీట్లు కేటాయించనున్నారు. సీట్లు వచ్చిన విద్యార్థులు జూలై 23లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కన్వీనర్ తెలిపారు. కంప్యూటర్ కోర్సుల్లో 99.31శాతం సీట్లు, మెకానికల్ లో 71.54 శాతం, సివిల్ లో 80.68శాతం, ట్రిపుల్ ఈలో 80.88శాతం సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. కన్వినర్ కోటాలో 72 వేల741 సీట్లు ఉండగా.. వీటిలో సీఎస్ఈకి సంబంధించిన 49,786 సీట్లు ఉన్నాయి.

## షాపింగ్, సినిమా బిల్స్ ఉంటే పార్కింగ్ ఫీజులు తీసుకోవద్దు...




హైదరాబాద్ లో పార్కింగ్ ఫీజు వసూళ్ల నియంత్రణపై బల్దియా అధికారులు ఫోకస్ పెట్టారు. జీవో 63ని కఠినంగా అమలు చేయాలని అధికారులకు కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని సర్కిల్స్ లో తనిఖీల కోసం టీమ్స్ ను ఏర్పాటు చేశారు. అర్థగంట వెహికిల్ పార్క్ చేస్తే ఫీజు వసూలు చేయొద్దని.. షాపింగ్, సినిమా బిల్స్ ఉంటే పార్కింగ్ ఫీజులు తీసుకోవద్దని సూచించారు. పార్కింగ్ ఫీజు ఎంత వసూలు చేస్తున్నారు ప్రతి మల్టీప్లెక్స్, థియేటర్లలో డిస్ ప్లే ఏర్పాటు చేయాలన్నారు ఆమ్రపాలి. జీహెచ్ఎంసీ సమస్యలపై ఫోకస్ పెట్టిన జోనల్, అడిషనల్ కమిషనర్లతో ఆమ్రపాలి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శానిటేషన్ వర్కర్ల హాజరు ఇంప్రూవ్ కావాలన్నారు. రోడ్డలపై గుంతలు పూడ్చాలని చెప్పారు. చెరువులు, నాలాల దగ్గర చెత్త లేకుండా చూడాలని ఆదేశించారు. డెంగ్యూ కేసుల ట్రేస్ ఔట్ లో స్పీడప్ చేయాలన్నారు.

## తెలంగాణ సర్కార్ మరో గుడ్ న్యూస్...




**మనవార్త** తెలంగాణలో రుణమాఫీ అయిన రైతులకు మళ్లీ లోన్లు ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లను ఆదేశించారు. ఇప్పటికే లోన్ రెన్యూవల్ చేసుకున్న అన్నదాతల అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని సూచించారు. అందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల(ప్యాక్స్)కు సంబంధించి డీసీసీబీలకు విడుదల చేసే మొత్తాన్ని ఒకట్రెండు రోజుల్లో ఆయా రైతుల ఖాతాల్లో వేయాలన్నారు.

## ఉప ఎన్నికలపై బిజెపి నజర్



**మనవార్త** బీఆర్ఎస్‌లోని ఐదారుగురు బలమైన నేతలను ఆకర్షించి..వారితో రాజీనామా చేయించి, వారిని తమ పార్టీలోకి తీసుకుని.. ఉపఎన్నికలకు వెళ్లాలని కమలనాథులు యోచిస్తున్నారా? తద్వారా రాష్ట్రంలో మరింత బలపడాలని భావిస్తున్నారా? అంటే.. ఆ పార్టీ వర్గాలు ఈ ప్రశ్నలకు అవుననే సమాధానమే ఇస్తున్నాయి. ఇలా చేయడంవల్ల.. ఇప్పటికే కాంగ్రెసలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కూడా రాజీనామా చేయాలనే ఒత్తిడి పెరుగుతుందని రాష్ట్ర బీజేపీ ముఖ్యనేతలు కొందరు అంచనా వేస్తున్నారు. దీనిపై వారు పార్టీ జాతీయ నాయకత్వం వద్ద ఒక ప్రతిపాదన చేసినట్టు సమాచారం. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తేనే తీసుకుంటామన్న నిబంధన కారణంగా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరేందుకు ముందుకు రావడం లేదని బీజేపీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే కాంగ్రెసలోచేరిన ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు వాస్తవానికి బీజేపీలో చేరేందుకు ప్రయత్నాలు చేశారని.. కానీ, రాజీనామా అంశంపై తమ విస్పష్ట వైఖరి కారణంగా వారు చేరలేదని ఆ వర్గాలు వివరించాయి. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు ఆసక్తిగా ఉన్నా, మునుగోడు ఫలితం నేపథ్యంలో వారు పునరాలోచిస్తున్నట్టు సమాచారం. రాజీనామా చేశాక మళ్లీ కచ్చితంగా గెలిచే సత్తా ఉన్నవారిని ఆకర్షించి ఉప ఎన్నికలకు వెళ్లడం ద్వారా అటు కాంగ్రెస్ దూకుడుకు కళ్లెం వేయడంతో పాటు ఇటు బీఆర్ఎసనూ మరింత దెబ్బకొట్టినట్లు అవుతుందన్న అభిప్రాయం కొంతమంది ముఖ్యనేతల్లో ఉంది.

## కరెంటు బిల్లు కట్టమన్నందుకు పిడిగుద్దులు...



**మనవార్త** కరెంట్ బిల్లు చెల్లించమని అడిగినందుకు విద్యుత్ సిబ్బందిని దారుణంగా కొట్టాడో యువకుడు. తనకు వచ్చిన కిక్ బాక్సింగ్ పంచులతో రక్తం వచ్చేలా దాడి చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సనన్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతినగర్ లో ఈ ఘటన జరిగింది. విద్యుత్ లైన్ ఇన్ స్పెక్టర్ గా పని చేస్తున్న హెచ్ శ్రీకాంత్, మీటర్ రీడర్ సాయి గణేశ్ మోతీనగర్ ప్రాంతంలో మీటర్ రీడింగ్ కు వెళ్లారు. అక్కడ ఓ వ్యక్తి ఇంటి వ్వద్దకు వెళ్లి కరెంట్ బిల్లు రూ.9,858 బకాయి ఉందని, వాటిని చెల్లించాలని చెప్పారు. అందుకు ఇంటి యజమాని కుమారుడు (కిక్ బాక్సర్) బిల్లు చెల్లించబోమని దురుసుగా ప్రవర్తించారు. దీంతో విద్యుత్ సిబ్బంది ఆ ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆగ్రహానికి లోనైనా సదరు యువకుడు మీటర్ రీడర్ సాయి గణేశ్ పై పిడిగుద్దులతో తీవ్రంగా కొట్టాడు. అడ్డుకోబోయిన శ్రీకాంత్ పై కూడా దాడి చేశాడు. వెంటనే స్థానికులు అడ్డుకుని వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితులు సనత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ దాడి ఘటనను విద్యుత్ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించారు. సిబ్బందిపై దాడికి పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## భయపెడుతున్న కొలెస్ట్రాల్...




మనవార్త ప్రస్తుత కాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువై పోతున్నాయి. సరైన లైఫ్ స్టైల్ విధానం లేకపోవడం, ఆహారపు అలవాట్లు మారడం, తినడానికి సరైన సమయం ఉండకపోవడం కారణంగా చాలా సమస్యల్ని ఫేస్ చేయాల్సి వస్తోంది. అందర్నీ ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్యల్లో కొలెస్ట్రాల్ కూడా ఒకటి. ఈ సమస్య కారణంగా చాలా మంది అధిక బరువు పెరుగుతున్నారు. దీనికి తోడు ఇతర అనారోగ్య సమస్యలు. కొలెస్ట్రాల్‌లో రెండు రకాలు ఉంటాయి. ఒకటి చెడు కొలెస్ట్రాల్.. మరొకటి మంచి కొలెస్ట్రాల్. చెడు కొలెస్ట్రాల్ శరీరాన్ని దెబ్బ తీస్తే.. గుడ్ కొలెస్ట్రాల్ శరీరాన్ని కాపాడుతుంది. ప్రస్తుత కాలంలో చాలా మందిలో విచ్చలవిడిగా కొవ్వు అనేది పెరిగిపోతుంది. దీని వల్ల ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ సమస్య పురుషుల్లో కంటే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే కొలెస్ట్రాల్ అధికంగా ఉండే మహిళలు ఆరోగ్య పరంగా సరైన కేర్ తీసుకోవాలి. శరీరంలో కొలెస్ట్రాల్ విపరీతంగా పెరిగిపోతే.. అనేక లక్షణాలు కనిపిస్తాయి. అయితే అందరిలోనూ ఒకేలా ఉండవు. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉండాలి. త్వరగా ఈ సమస్య నుంచి బయట పడటం మంచిది. లేదంటే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా గుండెకి, శరీరంలోని ఇతర భాగాలకు రక్త సరఫరా ఆగిపోతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ విపరీతంగా పెరిగిపోతే.. రక్త ప్రసరణ వ్యవస్థపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. గుండె నొప్పి సమస్యలు, శరీరంలోని వివిధ భాగాల్లో నొప్పులు కనిపిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ అధికంగా ఉండే స్త్రీల్లో ఎక్కువగా కాళ్ల నొప్పులు పెరుగుతాయి.

## విద్యా సంవత్సరం పున ప్రారంభమైన సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 19 (మన వార్త ప్రతినిధి )** పాల్వంచ: సమస్యల నిలయాలుగా సంక్షేమ హాస్టల్లో కొట్టుమిట్టాడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ అన్నారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అజిత్ మాట్లాడుతు పూర్తిస్థాయి వార్డెన్లు లేక సంక్షేమ హాస్టల్లో సమస్యలతో విలియతాండనం చేస్తున్నాయని సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన సమస్యల నిలయంగా ఉన్నాయని నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుందని, తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పీవో స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా వర్షలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో నీరు చేరుకుని అస్తవ్యస్తంగా మారాయని తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో చదువుకునే విద్యార్థులు పేద గిరిజన విద్యార్థులని, సరైన సౌకర్యాలు లేక, వార్డెన్ అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య%శీ% పాలు అవుతున్నారని అన్నారు. వెంటనే జిల్లా సంక్షేమ ఉన్నత అధికారులు స్పందించి హాస్టల్స్ ను సందర్సించి సమస్యలు పరిస్కారం చెయ్యాలని డిమాండ్ చేసారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటలు ఆడితే ఊరుకునేదే లేదని, సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో %గూ×ూఖీ% జిల్లా ఉపధ్యక్షులు గుండాల సుజన్, రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన గండ్రపల్లె సేవ ఫౌండేషన్..



**జమ్మికుంట, జూలై 19( మన వార్త ప్రతినిధి:** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను గండ్రపల్లి ప్రజా సేవకుడు, గండ్రపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్, ఓర్సు ప్రవీణ్ కుమార్,గాదె దినేష్ పటేల్ లు శుక్రవారం పరామర్శించి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించారు. కట్కోజ్వల కుమార్ స్వామి అనారోగ్యంతో మృతి చెందగా మృతిని కుటుంబానికి పుల్లయ్య లింగారావు 2వేల రూపాయలు, అలాగే గండ్రపల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు గాదె ప్రభాకర్ పటేల్ వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే మృతురాలు శ్యామల వైష్ణవి కుటుంబానికి పోలీస్ మల్హాల్ రావు వెయ్యి రూపాయలు, గాదె రాజయ్య రాధా వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.గ్రామ ప్రజలకు సేవ ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించానని ప్రభాకర్ ఈ సందర్బంగా గుర్తు చేశారు.అదేవిదంగా ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు గ్రామ ప్రజలు అందిస్తూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## రైతు రుణమాఫీ పట్ల నాయకులు సంబరాలు..



**జమ్మికుంట, జూలై 19( మన వార్త ప్రతినిధి):** రైతు రుణమాఫీ చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్మికుంట మండలం బీజిగిరి షరీఫ్ గ్రామ లోని రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం స్వీట్లు పంపిణి చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా రాహుల్ గాంధీ నాయకత్వంలో , కాంగ్రెస్ పార్టి సిఎం రేవంత్ రెడ్డి ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశారని చెప్పారు. ఏకకాలంలో వరుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గారికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడురాచపల్లి రమేష్,గ్రామ అధ్యక్షులు గోశెట్టి నాగభూషణం, ఆకుల సంపతి,వెంకటేశ్వర్ రెడ్డి, రాందాస్ సదానందం, రాజకుమారు, కొమురయ్య ,మాజీ సర్పంచ్ రాజాపల్లి రామయ్య, సారయ్య, మంగలి వెంకన్న, మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## హన్మాజీపేటలో ప్రవహిస్తున్న నక్కవాగు నిలిచిపోయిన రాకపోకలు



**వేములవాడ, జూలై 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని నక్కవాగు రాత్రి కురిసిన వర్షానికి ధారాళంగా ప్రవహిస్తుంది. అయితే ఇటీవల నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం సగం వరకు మాత్రమే పూర్తికావడంతో తాత్కాలికంగా మట్టితో వేసిన రోడ్డు వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో గ్రామంతో పాటు చుట్టూ పరిసర గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వేములవాడ, సిరిసిల్లకు వెళ్లాలంటే లింగంపల్లి మీదుగా తమ వాహనాలను మళ్లిస్తున్నారు.ఇప్పటికైనా అధికార యంత్రాంగం బ్రిడ్జి నిర్మాణాన్ని పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య..



**వేములవాడ, జూలై 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ రూరల్ అచ్చనపల్లి గ్రామంలో మా దాస్ దేవయ్య.కుమారుడు మా దాస్ విజయ్. వయస్సు 25 సంవత్సరాలు మస్కట్ దేశంలో.ఆర్థిక ఇబ్బందువలన. ఉరి వేసుకుని మరణించినాడు. ఆ కుటుంబం కన్నీరుగా మున్నేరుగా విలపిస్తున్నారు. పరామర్శించడానికి వెళ్లిన.కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు. సంఘ స్వామి యాదవ్. గ్రామ మాజీ సర్పంచ్. దానే కొమరయ్య. ఉపసర్పంచి నమిలికొండ శంకర్. గ్రామస్తులతో పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.నిరుపేద కుటుంబం అయిన. మా దాస్. దేవయ్య కుమారుడు విజయ్.ఎంతో భవిష్యత్తు ఉన్న ఆర్థిక ఇబ్బందులతో. ఉరి వేసుకోవడం. చాలా బాధాకరమైన సంఘటన.విజయ్ ఆత్మకు శాంతి చేకూరాలని.ఆ భగవంతుని వేడుకుంటున్నాను.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పసుపులేటి వీరబాబు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 19 (మన వార్త ప్రతినిధి )** ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సుమారు 20 నిమిషాలు పాటు ఈ భేటీ కొనసాగిందని. ముఖ్యమంత్రి రైతు రుణమాఫీ చేయడం వల్ల రైతులలో దేవుడు అయ్యారని రైతులందరూ కూడా చాలా సంతోషంగా ఉన్నారని చెప్పగానే ముఖ్యమంత్రి చాలా ఆనందంగా సంతోషంగా ఫీల్ అయ్యారని అన్నారు . అలాగే రైతు కళ్ళల్లో సంతోషం చూడటమే నాకు కావాలి అని ముఖ్యమంత్రి గారు అన్నారు. అలాగే ప్రజా పాలనలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి సూచించారు. మనం చేస్తున్న మంచి పనులు ప్రజలలోకి వెళ్లినప్పుడే ప్రజలు మనల్ని గుర్తిస్తారని అన్నారు. తొందర్లోనే జిల్లాలో పర్యటించి జిల్లా సమస్యలు మరియు జిల్లా అభివృద్ధి అధికారులతో మాట్లాడి జిల్లా అభివృద్ధిపై కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. అనంతరం రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన పసుపులేటి వీరబాబు ధన్యవాదాలు తెలిపారు.

## తకియాలో ఘనంగా మొహర్రం చివరి ఉత్సవాలు



**జహీరాబాద్, జులై19 (మన వార్త ప్రతినిధి):** తకీయా హజరత్ సయ్యద్ బుర్హాన్ అలీ షాహ్ ఆవరణలో మొహర్రం చివరి రోజు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్పురపాలక సంఘం పరిధి తకియా ఆవరణలో మొహరం నెల మొదటి రోజు నుండి మొహర్రం. చివరి నెల పదకొండవ రోజున జహీరాబాద్ పట్టణం గడి నుండి హజ్రత్ హుస్సేని భాష, హజ్రత్ జుల్ఫేహార్ అలి పీర్లను ఊరేగిస్తూ హజ్రత్ సయ్యద్ బుర్హాన్ అలీషా ఆవరణలో మగ్గియడం జరిగింది. అనంతరం హజరత్ సయ్యద్ బూర్హాన్ అలీషా దర్గా ఆవరణలో పెద్ద ఎత్తున జాతర ఉత్సవాలు కొనసాగాయి. కుల మతాలకు అతీతంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వం కాలం నుండి సాంప్రదాయాల ప్రకారంగా కొనసాగిస్తున్న దర్గా సజ్జద నషీన్, ముతవల్లి వో సజ్జధ నషీన్, సయ్యద్ ఇక్బాల్ షా బ్రదర్ ముతవల్లి సయ్యద్ జమీర్ షా ఆధ్వర్యంలో జాతర కొనసాగిస్తారు ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇంతియాజ్ షాహ్, సయ్యద్ షఫీ ష , సయ్యద్ సాదిక్ అలీషా, సయ్యద్ ఫర్దిన్ షా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి..



**పెద్దపల్లి, జూలై 19( మన వార్త ప్రతినిధి):** ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జరిగిన ఫామ్ ఆయిల్ రైతుల సభకు హాజరైన మంత్రికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించిందని తెలిపారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల సర్వీసులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని, స్టేట్ అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా, ఇతర జిల్లాలో ప్రయాణించేందుకు 1/3వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే అక్రిడేషన్ కార్డులు గల జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలె శివప్రసాద్, సోన్నాయి టెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్లు ఆర్ మృత్యుంజయం, గుడ్ల శ్రీనివాస్, అనంతరెడ్డి, శ్రీమంతుల కొండల్, రావి మధుకర్, వీరగోని రమేష్, మేకల మల్లేష్, సదానందం, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ల సమస్యలపై తహసీల్దార్ కు వినతి పత్రం..



**వేములవాడ, జూలై 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ ల సమస్యలపై తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజ్ ల రిజర్వేషన్ ను బి సి డి , నుండి బి సి ఎ, కు మార్చాలని,ప్రతి డ్యాంలో చేప పిల్లలని వేయాలని ,గ్రామాల్లోని చెరువులోని చేపలు మా కులస్తులకే చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తునికి మల్లయ్య,అధ్యక్షులు, తునికి మధు,రేగుల పరశురాం, రెడ్డివేని పరుశురాం, తిప్పర వేణి రాజేశం, సభ్యులు తునికి నరసయ్య, రేగుల చంద్రం,దుండిగల పరశురాం, మల్లేశం, రేగుల పరశురాం, కీసరి నరసయ్య, తునికి దేవయ్య, ఎం బేరి దేవరాజ్, రేగుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలు పూర్తి చేయాలి



**–సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి**

**సిరిసిల్ల, జూలై 19, 2024: (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి లక్ష్యాలను పూర్తి చేసేలా, లబ్ధిదారులకు చేరవేయాలని డిఆర్డిఓ శేషాద్రి పిలుపు నిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడారు.ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, మైక్రో ఎంటర్ప్రైజెస్, స్కూల్ యూనిఫార్మ్, మీసేవ కేంద్రాలు , పెరటి కోళ్ల పెంపకం, మదర్ యూనిట్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ , మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్ లెట్లు, మిల్క్ పార్లర్ మరియు ఈవెంట్ మేనేజ్మెంట్ సంబంధించిన అంశాలపై సిబ్బంది సిబ్బందితోనే సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో అడిషనల్ డిఆర్డిఓ గొట్టి శ్రీనివాస్, డిపిఎంలు ఏబీఎన్ లు మరియు సీసీలు పాల్గొన్నారు.

## షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎంపి



**జహీరాబాద్, జులై 19( మన వార్త ప్రతినిధి):** షాదీ ముభారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను జహీరాబాద్ ఎంపి సురేశ్ షేట్కర్ పంపిణీ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ఎస్వీ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలలో జహీరాబాద్ మండలం లోని 193, న్యాల్కల్ మండలం లోని 175, కోహీర్ మండలం 158, మొగుడంపల్లి మండలం లోని 41, ఝురాసంఘం మండలం లోని 141, మొత్తం 708 మంది లబ్ధిదారులకు 7,08,82,128 రూపాయల విలువ గల చెక్కులను ఎంపి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ జి గిరిదర్ రెడ్డి, ఆర్డీఓ ఎస్ రాజు, తహసిల్దార్ లు, స్థానిక ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం, జులై 19 (మన వార్తా ప్రతినిధి )**రామవరం నేతాజీ ప్రభుత్వ పాఠశాల నందు 13. 5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సౌకర్యార్థం సైన్స్ ల్యాబ్ ను నిర్మిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## 10 వ వార్డ్ లో ఇంటింటికి మొక్కలు పంపిణీ




**గజ్వేల్ జులై 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ 10 వ వార్డ్ లో శుక్రవారం వార్డ్ కౌన్సిలర్ రహీం ఆధ్వర్యంలో ఇంటింటికి పండ్లు పూల మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,మున్సిపల్ కమిషనర్ నర్సయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు చెట్లు ప్రగతికి మెట్లు అని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహద పడతాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహీం, ఏ ఈ శ్రీధర్ రెడ్డి , శివ కుమార్,వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గుండె శస్త్రచికిత్స కు ఆర్థిక సహాయం అందించిన గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్, జులై19 ( మన వార్త ప్రతినిధి):** గుండె శస్త్ర చికిత్స బాధితుడికి తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డి 2 లక్షల 50 వేయిలా రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కును అందించారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లీ మండలం మన్నాపూర్ గ్రామ నివాసి శంకర్ బంధువైన రవికుమార్ గుండె శస్త్రచికిత్స కు అవసరమైన ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, నాయకులు ముబీన్, గుండారెడ్డి, ధనసిరి మల్లికార్జున్ రెడ్డి, మల్లికార్జున్, ఎమ్ శివశంకర్, జి గుండన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**హుస్నాబాద్ జులై 19 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హుస్నాబాద్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ పట్టణంలో నివసిస్తున్న పోలు సమ్మయ్య (45) పట్టణంలో హమాలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు గురువారం యధావిధిగా పనికి వెళ్లి వచ్చిన అనంతరం భార్యాభర్తల మధ్య గొడవ జరిగిందని దాంతో తీవ్ర మనస్థాపానికి గురైన సమ్మయ్య ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని స్థానికులు చెబుతున్నారు ఎప్పుడు ఇలానే అంటూ ఉండేవాడని భార్య అనుకుంది అందరూ పడుకున్న తర్వాత రాత్రి ఇంటి బయట ఉన్న పిల్లర్ యొక్క ఇనుప చువ్వలకు తాడుతో ఉరి వేసుకొని చనిపోయాడు. తెల్లవారేసరికి భార్య లేచి చూసేసరికి భర్త చనిపోయి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు దీంతో పోలీసులు పంచనామా నిమిత్తం మృతదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గజ్వేల్ లో నవోదయ మోడల్ టెస్ట్ ప్రారంభం

**గజ్వేల్ జులై 19 ,(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో 4,వ తరగతి,5 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జులై 21 ఆదివారం ఉదయం 10 గంటలకు నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా హైదరాబాద్ సిద్దిపేట్ లాంటి పట్టణంలో నవోదయ లాంటి ఎంట్రెన్స్ కి కోచింగ్ ఇస్తూ గజ్వల్ పటంలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించాలని ఉద్దేశంతో కోచింగ్ ప్రారంభిస్తున్నారు నవోదయ సైనిక్ స్కూల్ అంటే తెలవని తల్లిదండ్రులు ఎంతో మంది ఉన్నారు అనేది సత్యం, నవోదయ సైనిక్ స్కూల్ లాంటి సీటు వస్తే వారు ఏ స్థాయిలో సెలెక్ట్ అవుతారు అనేది తెలపడానికి నూతనంగా గజ్వేల్ పట్టణంలో బ్రాంచ్ స్థాపిస్తున్నాం,17 సంవత్సరాలుగా వందలాది మంది నవోదయ సైనిక్ స్కూల్లో సీటు సాధించిన సంస్థ మా శ్రీ చైతన్య, నవోదయ సైనిక్ స్కూల్ విద్యార్థులకు లాంగ్ టైం జూలై టు జనవరి 30 వరకు రెగ్యులర్ క్లాస్ నిర్మించబడును, ఐదవ తరగతిలో అడుగుపెడుతున్న విద్యార్థిని విద్యార్థులకు నవోదయ స్కూల్లో బ్యాచ్ లో ప్రారంభమైనవి, మరిన్ని వివరాలు తెలియపరుస్తూ శ్రీ చైతన్య నవోదయ సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్ శ్రీ విశ్వతేజ జూనియర్ కళాశాల నందు కోచింగ్ ఇవ్వబడును వివరాలకు సంప్రదించండి 8121750645,8885250645, నెంబర్ కు కాల్ చేయండి.

## తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పట్టణ అధ్యక్షులుగా పవన్ నియామకం



**జహీరాబాద్, జులై19 ( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పట్టణ అధ్యక్షులుగా పవన్ ను నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కొత్త బస్వరాజ్ సమక్షంలో పట్టణ అధ్యక్షుడి కి నియామక పత్రం అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో బాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను సక్రమంగా అమలు చేసేలా కృషి చేయాలని వెంకట్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవి, జిల్లా ఇంఛార్జి బ్రహ్మాజీ, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రషీద్, రాష్ట్ర కార్యదర్శి వీరేశ్, నాయకులు జగదీష్, ధనరాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, జులై 19 (మన వార్త ప్రతినిధి నందు రావు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో వి-కన్వెన్షన్ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రైతు అభిప్రాయాల సేకరణ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు ,హార్కర వేణుగోపాల్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే లతో కలసి ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందించిన ప్రణవ్



**జమ్మికుంట, జూలై 19( మన వార్త ప్రతినిధి):** అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి సహస్రకు కాంగ్రెస్ నేత వోడితల ప్రణవ్ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి సహస్ర కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సీ చెక్కును అందించారు.నిరుపేద, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి చెందిన చిన్నారికి అనారోగ్యం సమస్య రాగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మానవతా హృదయంతో చిన్నారి చికిత్సకు సహకరించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కలిసిన ఆ కుటుంబం వోడితల ప్రణవ్ కు కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన మేడిపల్లి శ్రీనివాస్ స్వప్నలకు నాలుగేళ్ల కుమార్తె సహస్ర ఉంది. సహస్ర కు మెదడుకు సంబంధించి "థర్డ్ వెంట్రుకల్ సిస్టమ్" అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తల్లిదండ్రులు తిరిగారు. చికిత్స కోసం రూ. 2.50 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. కానీ అన్ని డబ్బులు చెల్లించలేని పరిస్థితిలో ఈ విషయాన్ని పలువురు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వంతో చర్చించి రెండు లక్షల యాభై వేల రూపాయలను సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేయించారు. నెల రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ లో సహస్రకు చికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న తన చిన్నారి చికిత్సకు అండగా నిలిచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ వో సి ఇప్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుకు చిన్నారి సహస్ర తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద ప్రజలకు ఎల్లపుడూ కాంగ్రెసు అండగా ఉంటుందని చెప్పడానికి ఇది నిదర్శనం అని ప్రణవ్ అన్నారు.హస్తం పేదల నేస్తం అని చెప్పారు.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి



**-హుస్నాబాద్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**


**హుస్నాబాద్ జులై 19 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)** బడా వ్యాపారుల చేతుల్లో ఉన్న దేశ సంపదను పేద వర్గాలకు చేర్చడమే లక్ష్యంగా సిపిఐ పోరాటం చేస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని సిపిఐ భవన్ లో జరిగిన హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నాడని మోడీ ప్రభుత్వ పాలనలో రాజ్యాంగానికి పెను ప్రమాదం పొంచి ఉందని ప్రజల హక్కులను కాలరాస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్న మోడీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు ఇక పార్లమెంటు లో ఇండియా కూటమి పక్షాలు మోదీ ఆటలను సాగనివ్వరని నల్ల చట్టాల పేరుతో 700 మంది రైతుల మృతికి కారణమైన ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జాతీయ పార్టీ పక్షాన కోరారు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భాగస్వామిగా నిలిచినటువంటి పార్టీ సిపిఐ అని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని సర్వే నంబర్ల వారిగా సమగ్ర సర్వే నిర్వహిస్తే కెసిఆర్ కుటుంబ సభ్యుల బండారం బాగోతం బయటపడుతుందని అన్నారు జరిగిన అవినీతి అక్రమాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని అదేవిధంగా పంట రుణాలు మాఫీ చేస్తున్నప్పటికీ పేద వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా దృష్టి సారించాలని సీఎంకు చాడా వెంకటరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ గడిపే మల్లేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో బోనాల ఉత్సవాలు..



**జమ్మికుంట, జూలై 19( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల ఉత్సవాలను ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ హుజూరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆల్ఫోర్స్ స్కూల్స్ చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి పాల్గొని బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేసారు.ఆషాడమాసంలో బోనాల ఉత్సవాలనూ జరుపుకుంటారు. భోనం అనగా భోజనం అని అర్థం . ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళతారు. అమ్మవారిని భోనంతో ఎదుర్కొని ఓడి బియ్యం, చీరే,సారెలను అమ్మ వారికి అందించి పూజిస్తారని చెప్పారు. విద్యార్థులు చదువుతో పటుగా తమ సంస్కృతి ఆచార సంప్రదాయాలను గురించి తెలుసుకోవాలని చైర్మన్ విద్యార్థులకు తెలిపారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రెడ్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులు అద్భుత ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమ్ లో చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ అవతారంలో శ్రీ సంతోషిమాత అమ్మవారు..



**జమ్మికుంట, జూలై 19( మన వార్త ప్రతినిధి):** శాకాంబరీ అవతారంలో శ్రీ సంతోషిమాత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.ఆషాఢ మాసా పూజలలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ శంతోషి మాతా దేవాలయంలో అమ్మవారు భక్తులకు శాకాంబరీగా భక్తులకు దర్శనమిచ్చారు.వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని శాకాంబరీగా అలంకరించారు.ఆలయ అర్చకులు రతన్ శర్మ అమ్మవారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.అషాఢ మాసంలో వివిధ అవతారాలలో దర్శనమిచ్చే అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి..




**-సిఐ రవి...**

**జమ్మికుంట, జూలై 19( మన వార్త ప్రతినిధి):** సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ప్రజలకు సూచించారు. జమ్మికుంట మండలం శాయంపేట గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహనకల్పించారు.వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,చెడు మార్గంలో వెళ్లకుండా యువతకు పలు సూచనలు ఇచ్చినారు. మైనర్ డ్రైవింగ్,సీసీ కెమెరాలు, డ్రగ్స్ మీద తగు సూచనలు చేసినారు.అదేవిదంగా నూతన చట్టాలను గురించి వివరించారు.

## కనువిందు చేస్తున్న కాశీ జగద్గురువుల లింగపూజ



**సదాశివపేట జూలై 19 మన వార్త** సదాశివపేట పట్టణం వీర శైవ సమాజ చౌకీమఠం నందు శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర జగద్గురువులు1008 డాక్టర్ చంద్రశేఖరశివాచార్య మహాస్వామి వారి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ సామూహిక హిత లింగార్చన మహోత్సవం 7వ సామూహిక ఇష్ట లింగార్చన, శివ పంచాక్షరి జప యజ్ఞం మరియు జగద్గురువుల పాదపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. ఈరోజు జగద్గురువుల సేవలో పిల్లోడి వీరన్న-జయమ్మ పుత్రుడు పిల్లోడి విశ్వనాథం భవాని వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు అని అన్నారు. జగద్గురువులు మాట్లాడుతూ ఈ పవిత్ర ఆషాడమాసంలో శివ పంచాక్షరి మంత్ర జప యజ్ఞం సామూహిక ఇష్టలింగార్చన మహోత్సవం అత్యంత శ్రేష్టమని అన్నారు. సదాశివపేటలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి నలుమూల గ్రామాల నుండి విచ్చేస్తున్న భక్తుల ఉద్దేశించి పూర్వజన్మ సుకృతమే ఈ కార్యక్రమంలో పాల్గొనే గొప్ప అవకాశం కలిగిందని జగద్గురువులు అన్నారు, తదుపరి జగద్గురువులు కార్యక్రమానికి విచ్చేసినటువంటి భక్తులందరికీ పాద దర్శనము మంగళ ఆశీస్సులు ఆపాదించారు. దీక్ష మరియు మంత్రోపదేశం కూడా జగద్గురువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు, సమాజ సభ్యులు భక్తులు పాల్గొని జగద్గురువుల ఆశీస్సులు అందుకొని మహాప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



**-మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్**

**సదాశివపేట ,జూలై 19(మన వార్త)** సదాశివపేట ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జరిగింది జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్ అన్నారు శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా పట్టణంలోని మురుషద్దర్గా ఆవరణలో దాదాపు 200 మొక్కలు నాటారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని సూచించారు మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మున్సిపల్ కమిషనర్ ఉమా కౌన్సిలర్స్ విద్యాసాగర్ రెడ్డి మున్సిపల్ ఏఈ రాజేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గుంతలను పూడ్చిన యువకులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 19 (మన వార్త ప్రతినిధి)** చంద్రంపేట 12 వార్డు లో రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో రోజు వాహనదారులకు ఇబ్బంది కలుగడంతో యువకులు శ్రమదానం చేసి గుంతలను పూడ్చారు. వాహనదారులు గుంతను పూడ్చడంతో హర్షం వ్యక్తం చేశారు. యువకులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని రేపటి దేశ పౌరులు మీరే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారుపాక రమేష్, బీనవేణి శ్రీకాంత్ యాదవ్, మెరుపుల రాజు, మ్యాన ఉమేష్ పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**గజ్వేల్ జులై 19(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి ఆదేశాల మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడంజరిగింది ఈ సందర్భంగా దామానమైన మల్లేశం యాదవ్, మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలం రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించి చూపించారని అన్నారు పంట రుణమాఫీ చేస్తున్న తరుణంలో రైతులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారని తొలి రోజే 11 ,50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం పాల్గొన్న వారిలో మాజీ సర్పంచ్ యాదం, ,దార మల్లేశం,దావుగారి కిషన్,బైరాం రమేష్, కొప్పు రవి, మంకిడి ప్రభాకర్, దాసరి రాజు, దాసరి కపిల్, బైరాం నర్సింలు, దాసరి నర్సింలు,బైరాం కర్ణాకర్, బైరాం రాజు, దామానమైన కర్ణాకర్ మరియు రైతులు పాల్గొన్నారు

# ఘనంగా మొహరం పండుగ వేడుకలు



**గజ్వేల్ జూలై 19 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ మొహరం ను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు గ్రామంలో పలు వీధిల గుండా డప్పు చప్పుళ్లతో పీర్లను ఊరేగించారు ఈ సందర్భంగా పలుమూరు దర్శించుకుని దట్టీలు కట్టి ఉది బెల్లం చదివించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పీర్ల మసీదు వద్ద ఆల్వా చుట్టూ పీర్లు ఊరేగిస్తూ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ పిల్లలు పెద్దలు తేడా లేకుండా పండుగ ఉత్సాహం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ ఎండి హైహ్మద్ జహంగీర్, యూసుఫ్ జానీ, షాబుద్దీన్, అబ్బు, అహ్మద్, యూనిస్, సమీర్. జూనైద్ అహ్మద్ . సాజిద్ , షాదుల్లా,గ్రామ ప్రజలు గ్రామస్తులు యువకులు మహిళలు పిల్లలు పలువురు పాల్గొన్నారు

# పీర్జాదిగూడలో బిఆర్ఎస్ కు దెబ్బ మీద దెబ్బ



**మేడిపల్లి, జూలై 19, (మన వార్త )**
పీర్జాదిగూడలో బిఆర్ఎస్ కు దెబ్బ మీద దెబ్బ తగులుతున్నది. ఒక్కొక్కరుగా పార్టీని వీడుతూ షాకుల షాకులు ఇన్స్తా అదిష్టానికి కంటిమీద కునుకు లేకుండ చేస్తున్నారు. గురువారం మరో కార్పొరేటర్ ఎంపల్ల అనంతరెడ్డికాంగ్రెస్ గూటికి చేరారు. మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,కార్పోరేటర్ అమర్ సింగ్,నాయకులు పప్పుల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో పక్కదారి పట్టిన రైతుబంధు సొమ్ము



**అక్కన్నపేట జులై 19 (మన వార్త ప్రతినిధి వంశీకృష్ణ)**120 ఎకరాల భూమి పై రైతుబంధు కింద తీసుకున్నా రూపాయలు ప్రభుత్వం రికవరీ చేయాలని అక్రమంగా రైతుబంధు పొందిన బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలోనిపక్కన పేట మండలంలోని మోత్కులపల్లి పెద్దతండ గ్రామాలకు సంబంధించిన భూమి సర్వే నంబర్282 ఏ డి లో ఉన్న 120 ఎకరాల భూములు ఎస్సి, ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన సన్న కారు రైతుల కు చెందినదిఇట్టి భూమిని అప్పుడు ఓ వ్యక్తి దగ్గర కొనుగోలు చేశారు. వ్యక్తి 2007 సంవత్సరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అమ్మడం జరిగిందని ఆ భూమి విషయంలో దాదాపు గా 50 మంది మీద కేసుల కుడా చేయడం జరిగిందని. రైతుబంధు ప్రభుత్వానికి రైతుబంధు సొమ్మును ప్రభుత్వానికి అందజేయాలని ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ కుఫిర్యాదు చేయడం జరిగిందనిఈ విషయంలో జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకొని రైతుబంధు సొమ్మును రికవరీ చేయాలని రాంబాబు నాయక్ భాస్కర్ నాయక్ లు కోరారు.

# అంధకారంలో -అంబేద్కర్ కాలనీ పట్టించుకోని అధికారులు



**-మాదిగ ఐక్యవేదిక సభ్యులు వెల్పుల భాస్కర్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 19(మన వార్త ప్రతినిధి)**సుజాతనగర్ మండలం గరీబ్ పేట గ్రామపంచాయతీకి శివారులో గల అంబేద్కర్ కాలనీ గత అనేక రోజుల నుండి సమస్యల మీద కొట్టుమిట్టాడుతోంది" విషయం తెలుసుకున్న మండల మాదిగ ఐక్యవేదిక సభ్యులు మాట్లాడుతూ శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు "ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ"" సుజాతనగర్ మండలంలో భాగమైన అంబేద్కర్ కాలనీ లో మొత్తం దళితులే నివసిస్తున్నారని, కొత్తగూడెం పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్నటువంటి ఈ గ్రామ ప్రజలు అనేక రోజుల నుండి మౌలిక సమస్యలపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని" మూడు నెలల నుండి గ్రామంలో ఉన్న అన్ని వీధిలైట్లు వెలగడం లేదని " పంచాయతీ వారు కనీసం పారిశుధ్య పనులు కూడా చేయటం లేదని" రాత్రి అయితే చాలు ఇళ్లలోకి పాములు తేళ్లు చేరుతున్నాయని "మంచినీళ్లు కూడా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని "ఈ విషయంపై గ్రామస్తులు గ్రామ సెక్రెటరీ కి మరియు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని" వర్షాకాలం దృశ్య అనేక విష జ్వరాలు ప్రభలే ప్రమాదం ఉన్నందున గ్రామంలో బ్లీచింగ్ చల్లించాలని వారు కోరారు "ఇట్టి విషయంపై తక్షణం సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు" స్పందన లేకపోతే గ్రామస్తులతో సహా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని హెచ్చరించారు"" ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు గుండేటి వెంకట రాములు ,కత్తి వెంకన్న, కాకటి బాబు, దామెర్ల సర్వేశ్వరరావు, వేల్పుల భాస్కర్, మందారాజు, మురిపిటి మాధవరావు, కేసు పాక వెంకటేశ్వర్లు, మురిపిటి నాగేష్, సిరికొండ ప్రసాద్ ,కేసు పాక ప్రేమ్ కుమార్, సిద్దెల నరేందర్, తడికమల్ల దిలీప్ ,గుండేటి గోపయ్య, అంకి శెట్టి రామకృష్ణ, వేల్పుల రాజు, మంద చంటి ,కుంపటి శ్రీను ,అందే క్రాంతి ,వేల్పుల మహేష్ ,రాయల రాజు, కత్తి సందీప్ ,వేల్పుల నాగరాజు, కొంద్రు వెంకటేశ్వర్లు, మురిపిటి నాగయ్య ,అంకి శెట్టి సాయి నాగు, కేసు పాక శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బదిలీ అయిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి



**జహీరాబాద్, జులై19 (మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ డిఎస్పీ డివిజన్ లో బదిలీల పై ఆయా పోలీస్ స్టేషన్లకు స్థాన చలనం చెందిన ఎస్ఐ లకు జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పట్టణంలోని ఓ ప్రైవేటు హాలులో డిఎస్పీ జహీరాబాద్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులకు స్వాగతం, బదిలీ పై వెళ్లిన అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బదిలీపై ఎక్కడికి వెళ్ళినా చట్ట పరిధిలో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యతలు మనపై ఉన్నాయని ఈ సందర్భంగా డిఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పీ డివిజన్ పరిది పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టు



-బిఆర్ఎస్వి కేయూ ఇంచార్జ్ జెట్టి రాజేందర్

**హన్మకొండ ,మన వార్త ప్రతినిధి (జూలై 19 )** :
నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీ,జాబ్ క్యాలెండర్,విడుదల చేయాలని, నిరుద్యోగులు ఇచ్చిన ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమానికి గాను, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు గాను,నిరుద్యోగులకు మద్దతుగా నిలుస్తున్నందుకు గాను,అక్రమంగా అరెస్టు చేసి హనుమకొండ పోలీస్ స్టేషన్లో పెట్టడం జరిగిందని బిఆర్ఎస్వి కేయూ ఇంచార్జ్ జెట్టి రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం వచ్చిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తే,ఈ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థి నాయకుల పై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, గ్రూప్- 2,గ్రూప్ -3 పెంచి,వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అరెస్టులకు భయపడబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి ,యువత మోసం చేసిందని, ఎంత భయభ్రాంతులకు చేసిన మా పోరాటం ఆగబోదని అన్నారు. రానున్న రోజుల్లో నిత్యం నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు.

# బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**-నిజాంపూర్(కె) పాఠశాలకు నోట్ పుస్తకాలు విరాళం**

**సదాశివపేట జూలై 19 మన వార్త** సదాశివపేట మండలంలోబ్యాంక్ ఆఫ్ బరోడా 117 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా బ్యాంక్ ఆఫ్ బరోడా సదాశివపేట శాఖ వారి ఆద్వర్యంలో, నిజాంపూర్(కె) ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా నోట్ పుస్తకాలు, రాత సామాగ్రిపంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బ్యాంక్ మేనేజర్ నందుమాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు,మంచిపేరు తేవాలని కోరారు. బ్యాంక్ మరో అధికారి కిరణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు కావలసిన సౌకర్యాలు మేము కల్పిస్తామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని, పాఠశాల తరపున బ్యాంక్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సేవలు ఇలానే కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్ర.మీనా, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు నవనీత,సునీత, బ్యాంక్ మేనేజర్ నందు,ఆఫీసర్ కిరణ్, మరో అధికారి నగేష్ సి.ఆర్.పి నగేష్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**గంభీరావుపేట, జూలై 19 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యుండి హమీద్ గారి అద్వార్యంలో, పట్టనంలో పెద్ద సంఖ్యలో మేన్ రోడ్డు మీదుగా జెండాలతొ కాంగ్రెస్ పార్టీకి జిందాబాద్ అంటూ డ్యాన్స్ లతొ గాంధీ చౌక్ వద్ద చేరుకొని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. రైతు రుణమాఫీ రెండవ రోజు సంబురాలు జరుపుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నిరుత్సాహంగా ఉన్న రైతన్నలు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిన్నటి రోజు రుణా మాఫీ చెయ్యగానే ఒక్క సారిగా రైతుల ఫోన్లు టకా టాక్ మని మొగడంతొ రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు చూడడం జరిగింది,రైతును రాజు గా చుడాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం,ఇదే కాదు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు కచ్చితంగా త్వరలోనె లబ్దిదారులకు అందించడం జరుగుతుంది. బి ఆర్ ఎస్ హరీష్ రావు తన రాజినామ పత్రాన్ని రడి చేసుకొవాలని అన్నారు. తెలంగాణ కు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఇప్పుడు వచ్చిందని రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఎమ్మెల్యేగా గెలిచిన కెటిఆర్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలను మరిచారు,తన ప్రయోజనం కోసం విదేశాలకు వెళ్లి అక్కడ జెల్సాల్లొ గడుపుతూ ఉంటాడు,అందుకే గులాబీ రంగు జెండాను తెలంగాణ ప్రజలు మూలాన వేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ అధికార ప్రతినిధి పరిష హనుమాన్లు,నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, అక్కపల్లి రాజ నర్సింహారెడ్డి, అజ్మీర భాస్కర్,మాజీ ఎంపీటీసీలు మెరుగు నాగభూషణం, పరిషరాములు, భూమరాజం, ఎల్లారెడ్డి, పాప గారి రాజు గౌడ్ నరసింహులు అక్కపల్లి బాలయ్య దేశెట్టి రాజశేఖర్, గౌరీ శంకర్ జంగం రాజు, ఏడబోయిన ప్రభాకర్, బంగ్లా రాజు గౌడ్, నుస్రత్ కోటలింగం, ఎర్రం నరసయ్య, గంధ్య దపు శంకర్, కొత్తపల్లి గోపాల్ రెడ్డి, మల్లయ్య, అంజ గౌడ్, గంగి స్వామి, సురేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.